మున్నూరుకాపు అభ్యర్థులను గెలిపించుకుంటాం

ప్రొఫెసర్ మ్యాడం వెంకట్‌రావు

కాచిగూడ: లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న మున్నూరుకాపు అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించుకుంటామని మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ ప్రొఫెసర్ ఎం.ఆర్.వెంకట్‌రావు అన్నారు. బుధవారం కాచిగూడలోని ట్రస్ట్ బోర్డు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ దానం నాగేందర్(కాంగ్రెస్, సికింద్రాబాద్), బండి సంజయ్(బీజేపీ, కరీంనగర్), ధర్మపురి అరవింద్(బీజేపీ, నిజామాబాద్), గాలి అనిల్‌కుమార్ (బీఆర్‌ఎస్, జహీరాబాద్), బాజిరెడ్డి గోవర్ధన్ (బీఆర్‌ఎస్, నిజామాబాద్), కంటె సాయన్న (స్వతంత్ర, మల్కాజిగిరి), తీన్మార్ మల్లన్న(కాంగ్రెస్, ఎమ్మెల్సీ) అభ్యర్థుల విజయానికి మున్నూరుకాపులు కృషి చేయాలని కోరారు. సమావేశంలో ట్రస్ట్‌బోర్డు సభ్యులు పిల్లి శ్రీనివాస్‌రావు, అమరం చంద్రశేఖర్, పన్నాల విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల రద్దీని నియంత్రించండి


ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌కు సమస్యలు వివరిస్తున్న జైస్వాల్ గార్డెన్ అసోసియేషన్ ప్రతినిధులు

అంబర్‌పేట: జైస్వాల్ గార్డెన్ కాలనీలో నుంచి ఆటోలు, కార్లు రాకుండా చర్యలు తీసుకోవాలని జైస్వాల్ గార్డెన్ రెసిడెన్సీ అసోసియేషన్ ప్రతినిధులు అంబర్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లెనిన్‌బాబుకు వినతిపత్రం ఇచ్చారు. అంబర్‌పేట ఫ్లైఓవర్ నిర్మాణ పనుల కారణంగా ట్రాఫిక్ మళ్లింపు చేపట్టడంతో కాలనీలో నుంచి గత కొద్దిరోజులుగా వాహనాల రద్దీ పెరిగి ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. కాలనీవాసులు వాహనాల రద్దీతో నిత్యం తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. వినతిపత్రం అందించినవారిలో అసోసియేషన్ చైర్మన్ రామగౌడ్, అధ్యక్షుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బి.మధుసూదనాచారి, ప్రతినిధులు ప్రసన్నంజనేయులు, యాదవరెడ్డి, రాములు యాదవ్ తదితరులు ఉన్నారు.


పజ్జన్న గెలుపు తథ్యం : గోపాల్

చిక్కడపల్లి: సికింద్రాబాద్ లోక్‌సభ బీఆర్‌ఎస్ అభ్యర్థి తిగుళ్ల పద్మారావుగౌడ్(పజ్జన్న) గెలుపు తథ్యమని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బుధవారం సాయంత్రం గాంధీనగర్ డివిజన్‌లోని వై జంక్షన్, హెబ్రోన్ చర్చి ఐబీ ప్లాంట్స్, ఆంధ్రాకేఫ్, ప్రియా అపార్ట్‌మెంట్స్ ప్రాంతాల్లో పార్టీ యువ నేత ముఠా జైసింహ, డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు ముడావు రాకేష్‌కుమార్‌తో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమపథకాలు ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచి ఉంటాయన్నారు. బీఆర్‌ఎస్ ఎన్నికల మీడియా ఇన్‌ఛార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, నాయకులు చలపతి, అకుల శ్రీనివాస్, జీవై గిరి, పాశం రవి, ఎర్రం శ్రీనివాస్‌గుప్తా, స్వరూప, సుధ, శ్రీకాంత్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ చెట్లు.. యమ డేంజర్!

ఈ చిత్రాల్లోని చెట్లను చూశారుగా.. ఎంత ప్రమాదకరంగా ఉన్నాయో! ఈదురుగాలులతో కూడిన వర్షాలకు అవి ఎప్పుడు, ఎవరి మీద కూలిపడతాయోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఈ చెట్లు నల్లకుంట ఫీవర్ ఆసుపత్రి చౌరస్తా నుంచి పాత రామాలయం వెళ్లే వీధిలో రోడ్డుకిరువైపులా ఓ పక్కకు ఒరిగి ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. మంగళవారం సాయంత్రం ఈదురు గాలులతో కురిసిన వర్షానికి చాలా చెట్లు పక్కకు వంగిపోయి ప్రమాదకరంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న చెట్లను, చెట్ల కొమ్మలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. –నల్లకుంట







యాదయ్యకు నివాళి


యాదయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న లక్ష్మయ్య

కాచిగూడ: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం మాజీ అధ్యక్షుడు బి.యాదయ్య 9వ వర్ధంతి సందర్భంగా బుధవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బి.లక్ష్మయ్య, ప్రధానకార్యదర్శి పి.కృష్ణమూర్తి గౌడ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరుచోట్ల రైళ్లు ఢీకొని ఇద్దరి మృతి

కాచిగూడ: రెండు వేర్వేరు చోట్ల బుధవారం రైళ్లు ఢీ కొని ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మృతి చెందారు. గుర్తుతెలియని వ్యక్తి(35) బుద్వేల్ – ఉందానగర్ రైల్వే స్టేషన్ల మధ్య పట్టాల వెంట నడుచుకుంటూ వెళ్తుండగా రైలు ఢీకొని మృతి చెందాడు. రైల్వే పోలీసులు విషయం తెలుసుకొని ఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రి మార్చురికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఆర్.ఎల్లప్ప తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తి (45) ఉందానగర్ రైల్వే స్టేషన్ వద్ద పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని మృతి చెందాడు. మృతదేహాన్ని రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురికి తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముచ్చటగా.. మూడు పార్టీల ప్రచారం

గాంధీనగర్ వై జంక్షన్ వద్ద సందడి


వైజంక్షన్ వద్ద జరుగుతున్న మూడు పార్టీల కార్యక్రమాలు

చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్ గాంధీనగర్ వై జంక్షన్ వద్ద మూడు ప్రధాన పార్టీల కార్యక్రమాలు పలువురిని విశేషంగా ఆకర్షించాయి. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్‌లు మూడు కూడా ఇక్కడే కార్యక్రమాలు ప్రారంభించడంతో... ఇదేంటి మూడు పార్టీలు ఒకే చోట ప్రచార కార్యక్రమాలు జరుపుతున్నాయిని పలువురు చర్చించుకున్నారు. కాంగ్రెస్ నాయకులు అభిషేక్ కెన్నడీ, కెన్నడీ రాజు, గుర్రం శంకర్ చంద్రకళ ఆధ్వర్యంలో వై జంక్షన్ వద్దే ప్రచారం ప్రారంభించారు. అక్కడే బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు రాకేష్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఇదే ప్రాంతంలో బీజేపీ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్‌లకు ఏర్పాట్లు చేశారు. కాంగ్రెస్ నేతలు ఆంధ్రాకేఫ్ వైపు ప్రచారానికి వెళ్లగా, బీఆర్‌ఎస్ కార్యకర్తలు హెబ్రోన్ చర్చి వైపు ప్రచారం చేసుకుంటూ వెళ్లిపోయారు. రేవంత్‌రెడ్డి సంబంధించిన పాట హోరెత్తింది.

'తెలంగాణ యోధుల' వారసులను ప్రభుత్వం గుర్తించాలి

హిమాయత్‌నగర్: తెలంగాణ భూదాన యోధులు, సాయుధ పోరాట యోధుల చరిత్రను భావితరాలకు తెలియజేసేందుకు వారి స్మారకాన్ని, విగ్రహాలను ఏర్పాటు చేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. భూదాన్ రామచంద్రారెడ్డి మెమోరియల్ ట్రస్ట్, ఆలిండియా సర్వసేవా సంఘ్ సంయుక్త ఆధ్వర్యంలో 'తెలంగాణ పరోపకారులు, వీరులు, వీరవనితల సంస్మరణ, వారి వారసుల సన్మాన సభ' బుధవారం బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో జరిగింది. సభకు ఆలిండియా సర్వసేవా సంఘ్ జాతీయ ట్రస్టీ, తెలంగాణ సర్వోదయ మండలి అధ్యక్షుడు తోలుపునూరి కృష్ణా గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మగ్దూం మొహియుద్దీన్ కుమారుడు జాఫర్ మొహియుద్దీన్, చాకలి ఐలమ్మ మనుమడు చిట్యాల రామచంద్రం, ఆరుట్ల కమలాదేవి మనుమడు ఆరుట్ల శ్రీకాంత్ రెడ్డి, భీం రెడ్డి నరసింహారెడ్డి కుమారుడు ప్రభాకర్ రెడ్డి తదితరులను ఆలిండియా సర్వసేవా సంఘ్ జాతీయ అధ్యక్షులు, భూదాన్ రామచంద్రారెడ్డి మెమోరియల్ సంస్థ ట్రస్టీ వెదిరె అరవింద్ రెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెదిరె అరవింద్ రెడ్డి మాట్లాడుతూ... 'తెలంగాణ యోధుల' వారసులను ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఈ పోరాటయోధుల వారసులతో ఒక ఫోరంను ఏర్పాటు చేసి తెలంగాణ సాయుధ పోరాటయోధుల చరిత్రను భావితరాలకు అందించేందుకు అవసరమైన చర్యలను రాష్ట్ర ప్రభుత్వానికి సూచిస్తామన్నారు. తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. నేతలు దత్రపు చందులాల్ పటేల్, అనిగంటి దిలీప్ నేత, తొలుపునూరి నరేష్, చిట్యాల శ్వేత తదితరులు పాల్గొన్నారు.

'యూనివర్సిటీలు సెలవులను ప్రకటించాలి'


విద్యార్థులతో మాట్లాడుతున్న వేముల రామకృష్ణ

కాచిగూడ: మండుతున్న ఎండలు విద్యార్థులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న దృష్ట్యా ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన యూనివర్సిటీలు వెంటనే సెలవులు ప్రకటించాలని బీసీ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎండల ప్రతాపానికి తట్టుకోలేక విద్యార్థులు కాలేజీలకు వెళ్లలేకపోతే అటెండెన్స్ తక్కువ ఉందని ఎగ్జామ్స్‌కు ప్రమోట్ చేయడంలేదని, ప్రాక్టికల్స్‌లో మార్కులు తక్కువ వేస్తామని యాజమాన్యాలు వేధిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కొన్ని జిల్లాల్లో వడదెబ్బ తగిలి కొందరు విద్యార్థులు మరణించిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సేన నాయకులు చంద్రశేఖర్, అశోక్, వంశీ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

డేబా విజయ్‌కుమార్‌కు సాధనశ్రీ పురస్కారం


డేబా విజయ్‌కుమార్‌ను జాతీయ సాధన శ్రీ పురస్కారం అందజేస్తున్న దృశ్యం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతి, సామాజిక సేవా సంస్థ, శ్రీశ్రీ కళావేదిక జాతీయ కల్చరల్ వింగ్ డైరెక్టర్ డేబా విజయ్‌కుమార్‌ను జాతీయ సాధనశ్రీ పురస్కారంతో ఘనంగా సత్కరించారు. హైదరాబాద్ కన్నడ మందిరంలో ఇటీవల కన్నడ, తెలుగు ద్విభాషా సాహితీ జోష్టిలో జరిగిన కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, ప్రముఖ కన్నడకవి పి.వి.ప్రదీప్‌కుమార్, బహుభాషా కవయిత్రి ప్రభాశాస్త్రీ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. అనంతరం బాగ్‌లింగంపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఫోక్ ఆర్ట్స్ థియేటర్స్ కోర్సు పూర్తి చేసి మిమిక్రీ ఆర్టిస్టుగా, ఫోక్ సింగర్‌గా, అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో కొల్లి రమాదేవి, ఈశ్వరీ భూషణం, డాక్టర్ టి.పార్థసారథి, రాజేంద్రప్రసాద్, నల్లా భాగ్యలక్ష్మి, గుప్తా హరిసర్వోత్తమనాయుడు తదితరులు పాల్గొని విజయ్‌కుమార్‌కు అభినందనలు తెలిపారు.

ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి


ముంపు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న గౌతమ్‌రావు

అంబర్‌పేట: లోతట్టు ప్రాంతాల్లో వర్షపునీటి ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు విఫలమవుతున్నారని బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్‌రావు మండిపడ్డారు. మంగళవారంరాత్రి కురిసిన వర్షానికి గోల్నాక శాంతినగర్‌లోని పలు ఇళ్లలోకి నీరు రావడంతో ప్రజలు అవస్థలు పడ్డారు. దీంతో ఆయన బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించి బాధితుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మూల రవీందర్‌గౌడ్, నర్సింగ్‌రావు యాదవ్, ఆర్‌కె రాంచందర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పదేళ్ల అభివృద్ధే గెలిపిస్తుంది: కిషన్‌రెడ్డి


భీమామైదాన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న పీఎన్ చారి, వెంకటేష్, శంకర్ తదితరులు


ఏవీ కళాశాల వద్ద జోరువానలో ప్రచారం చేస్తున్న కిషన్‌రెడ్డి

కవాడిగూడ: దేశంలో గత పదేండ్లలో ప్రధాని మోదీ నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే పార్లమెంటు ఎన్నికల్లో మూడోసారి బీజేపీని అధికారంలోకి తీసుకువస్తాయని సికింద్రాబాద్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారంరాత్రి కవాడిగూడ గగన్‌మహల్ ఏవీ కళాశాల వద్ద నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ఆయన హాజరయ్యారు. జోరుగా వాన కురుస్తున్నా లెక్కచేయకుండా వచ్చిన ప్రజలు, కార్యకర్తలు, నేతలను ఉద్దేశించి కిషన్‌రెడ్డి మాట్లాడారు. దేశం అన్ని రంగాల్లో మరింత ముందుకు సాగాలంటే ఈ ఎన్నికల్లో బీజేపీని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. సికింద్రాబాద్‌లో రెండోసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో కవాడిగూడ కార్పొరేటర్ జి.రచనశ్రీ, మాజీ కార్పొరేటర్ టి.రవీందర్, ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్ యాదవ్, రమేష్‌రాం, ఎంసీ మహేందర్ బాబు, జి.వెంకటేష్, మరిమల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భీమామైదాన్‌లో ప్రచారం

బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం కవాడిగూడ డివిజన్‌లోని భీమా మైదాన్, పీఎస్ చారిగల్లీ లేన్‌లో బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీఎన్ చారి, 65వ బూత్ అధ్యక్షుడు వెంకటేష్, సభ్యులు కె.శంకర్ ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. పీఎస్ చారి మాట్లాడుతూ బస్తీలో ఎక్కడకు ఎన్నికల ప్రచారానికి వెళ్లినా ప్రజలనుంచి మంచి విశేష స్పందన లభిస్తోందన్నారు.

కిషన్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం

కాచిగూడ: సికింద్రాబాద్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డికి మద్దతుగా కాచిగూడ డివిజన్‌లోని పోలింగ్ బూత్ 212లో బుధవారం బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్ యాదవ్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి బీజేపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. నరేంద్రమోదీ, కిషన్‌రెడ్డి అవినీతి ఆరోపణలు లేకుండా క్లీన్ ఇమేజ్ ఉన్న నాయకులని, అలాంటి వారే నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తారన్నారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు రాజ్‌కుమార్, శ్రీనివాస్, ఈశ్వర్, శ్రీధర్, వివేకాంద తదితరులు పాల్గొన్నారు.


కాచిగూడలో ప్రచారం చేస్తున్న కన్నె రమేష్ యాదవ్

ఇండియా కూటమికే బీసీల మద్దతు

- జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి


సమావేశంలో మాట్లాడుతున్న దుండ్ర కుమారస్వామి

కాచిగూడ: లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమికే బీసీల మద్దతు ఉంటుందని జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి తెలిపారు. బుధవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ సంపద అన్ని వర్గాలకు న్యాయబద్ధంగా అందాలంటే కులగణన చేపట్టాలని, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని, అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి వచ్చాక రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని ఎత్తివేస్తామని రాహుల్‌గాంధీ ప్రకటించడం శుభపరిణామమని పేర్కొన్నారు. సమావేశంలో గాంధీ నారాయణ, జ్వాల సత్యనారాయణ, మహేంద్రబాబు, వెంకటరమణ, రాజేష్ యాదవ్, సాయి చరణ్, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ భావజాల పార్టీలను ఎన్నుకోవాలి

ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ డెవలప్‌మెంట్ కౌన్సిల్


ఎస్సీహెచ్ రంగయ్య

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: పర్యావరణం పట్ల బాధ్యతగా వ్యవహరించే పార్టీలకు మాత్రమే పార్లమెంటు ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించాలని ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ అధ్యక్షుడు ఎస్సీహెచ్ రంగయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా రాజకీయ పార్టీలు పర్యావరణ పరిరక్షణ ఊసెత్తడంలేదని, ఫలితంగా తలెత్తుతున్న ప్రకృతి విపత్తులు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణకు తగినంత కృషి చేయకపోవడం వల్లే గతంలో ఎన్నడూ లేనివిధంగా వేసవిలో ఉష్ణోగ్రతలు పెరిగిపోయి ఎండలు భయపెడుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాజకీయ పార్టీలు తక్షణమే పర్యావరణ పాలసీని ప్రకటించి ఓట్లు అడగాలని విజ్ఞప్తి చేశారు.

టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్‌గా రాజేంద్రప్రసాద్‌గౌడ్



సుందరయ్య విజ్ఞాన కేంద్రం: టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా పేరెపల్లి రాజేంద్రప్రసాద్‌గౌడ్ నియమితులయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ నియామక పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. లీగల్ సెల్ కన్వీనర్‌గా నియమితులైన రాజేంద్రప్రసాద్‌గౌడ్ బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడిగా పని చేశానని తెలిపారు. ఇటీవల శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జగదీశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. తనకు ఈ బాధ్యత అప్పగించిన రేవంత్‌రెడ్డి, పొన్నం అశోక్‌గౌడ్, జగదీశ్వర్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

దానంకు మద్దతుగా ఇంటింటి ప్రచారం


కాచిగూడలో ఇంటింటి ప్రచారం చేస్తున్న మహేష్ యాదవ్

కాచిగూడ: సికింద్రాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌ను గెలిపించాలని ఆ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ప్రధానకార్యదర్శి ఎం.మహేష్ యాదవ్ కోరారు. బుధవారం కాచిగూడ డివిజన్ బసంత్ కాలనీ, లింగంపల్లి, కాచిగూడ పెట్రోల్ పంపు తదితర ప్రాంతాల్లో దానంను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు దేవిరెడ్డి విజితారెడ్డి, శ్యామ్‌రావు, శ్రీకర్, సోనూ తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌కే మాదిగల మద్దతు'



కాచిగూడ: పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగల మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉంటుందని దళిత హక్కుల పరిరక్షణ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు జి.కృష్ణ తెలిపారు. బుధవారం బర్కత్‌పురలో జరిగిన ఫోరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ తన స్వలాభం కోసమే బీజేపీకి మద్దతు ప్రకటించారని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలోనే దళితుల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. సికింద్రాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

సుబ్బారావు సాంస్కృతిక రంగం ఆప్తుడు

చిక్కడపల్లి: ఎందరో ఔత్సాహిక కళాకారులను త్యాగరాయ గానసభ వేదికగా ప్రోత్సహించిన గానసభ పూర్వ అధ్యక్షుడు కళా సుబ్బారావు సాంస్కృతిక రంగ ఆప్తుడు అని శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ పూర్వ వీసీ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. గానసభ ఆధ్వర్యంలో కళా సుబ్బారావు జయంతి బుధవారం జరిగింది. ముఖ్యఅతిథిగా ఇనాక్ పాల్గొని రంగస్థల ప్రముఖులు తుర్లపాటి రామచంద్రరావుకు కళా సుబ్బారావు స్మారక నాటక పురస్కారం బహూకరించారు. కార్యక్రమంలో గానసభ అధ్యక్షుడు కళా జనార్థనమూర్తి, సినీనిర్మాత రామసత్యనారాయణ, సమాజసేవకులు పీఎస్ఆర్ మూర్తి, కళాపోషకుడు గుదిబండి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మున్నూరుకాపు అభ్యర్థులను గెలిపించుకుంటాం

ప్రొఫెసర్ మ్యాడం వెంకట్‌రావు

కాచిగూడ: లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తున్న మున్నూరుకాపు అభ్యర్థులను పార్టీలకతీతంగా గెలిపించుకుంటామని మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ ప్రొఫెసర్ ఎం.ఆర్.వెంకట్‌రావు అన్నారు. బుధవారం కాచిగూడలోని ట్రస్ట్ బోర్డు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ దానం నాగేందర్(కాంగ్రెస్, సికింద్రాబాద్), బండి సంజయ్(బీజేపీ, కరీంనగర్), ధర్మపురి అరవింద్(బీజేపీ, నిజామాబాద్), గాలి అనిల్‌కుమార్ (బీఆర్ఎస్, జహీరాబాద్), బాజిరెడ్డి గోవర్ధన్ (బీఆర్ఎస్, నిజామాబాద్), కంటె సాయన్న (స్వతంత్ర, మల్కాజిగిరి), తీన్మార్ మల్లన్న(కాంగ్రెస్, ఎమ్మెల్సీ) అభ్యర్థుల విజయానికి మున్నూరుకాపులు కృషి చేయాలని కోరారు. సమావేశంలో ట్రస్ట్‌బోర్డు సభ్యులు పిల్లి శ్రీనివాస్‌రావు, అమరం చంద్రశేఖర్, పన్నాల విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాల రద్దీని నియంత్రించండి


ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌కు సమస్యలు వివరిస్తున్న జైస్వాల్ గార్డెన్ అసోసియేషన్ ప్రతినిధులు


అంబర్‌పేట: జైస్వాల్ గార్డెన్ కాలనీలో నుంచి ఆటోలు, కార్లు రాకుండా చర్యలు తీసుకోవాలని జైస్వాల్ గార్డెన్ రెసిడెన్సీ అసోసియేషన్ ప్రతినిధులు అంబర్‌పేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ లెనిన్‌బాబుకు వినతిపత్రం ఇచ్చారు. అంబర్‌పేట ఫ్లైఓవర్ నిర్మాణ పనుల కారణంగా ట్రాఫిక్ మళ్లింపు చేపట్టడంతో కాలనీలో నుంచి గత కొద్దిరోజులుగా వాహనాల రద్దీ పెరిగి ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. కాలనీవాసులు వాహనాల రద్దీతో నిత్యం తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు. వినతిపత్రం అందించినవారిలో అసోసియేషన్ చైర్మన్ రామగౌడ్, అధ్యక్షుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బి.మధుసూదనాచారి, ప్రతినిధులు ప్రసన్నాంజనేయులు, యాదవరెడ్డి, రాములు యాదవ్ తదితరులు ఉన్నారు.

పజ్జన్న గెలుపు తథ్యం : గోపాల్

చిక్కడపల్లి: సికింద్రాబాద్ లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి తిగుళ్ల పద్మారావుగౌడ్(పజ్జన్న) గెలుపు తథ్యమని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. బుధవారం సాయంత్రం గాంధీనగర్ డివిజన్‌లోని వై జంక్షన్, హెబ్రోన్ చర్చి ఐబీ ప్లాంట్స్, ఆంధ్రాకేఫ్, ప్రియా అపార్ట్‌మెంట్స్ ప్రాంతాల్లో పార్టీ యువ నేత ముఠా జైసింహ, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ముడారపు రాకేష్‌కుమార్‌తో కలిసి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమపథకాలు ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచి ఉంటాయన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మీడియా ఇన్‌ఛార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, నాయకులు చలపతి, అకుల శ్రీనివాస్, జీవై గిరి, పాశం రవి, ఎర్రం శ్రీనివాస్‌గుప్తా, స్వరూప, సుధ, శ్రీకాంత్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఈ చెట్లు.. యమ డేంజర్!

ఈ చిత్రాల్లోని చెట్లను చూశారుగా.. ఎంత ప్రమాదకరంగా ఉన్నాయో! ఈదురుగాలులతో కూడిన వర్షాలకు అవి ఎప్పుడు, ఎవరి మీద కూలిపడతాయోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఈ చెట్లు నల్లకుంట ఫీవర్ ఆసుపత్రి చౌరస్తా నుంచి పాత రామాలయం వెళ్లే వీధిలో రోడ్డుకిరువైపులా ఓ పక్కకు ఒరిగి ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. మంగళవారం సాయంత్రం ఈదురు గాలులతో కురిసిన వర్షానికి చాలా చెట్లు పక్కకు వంగిపోయి ప్రమాదకరంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న చెట్లను, చెట్ల కొమ్మలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. –నల్లకుంట


యాదయ్యకు నివాళి


యాదయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న లక్ష్మయ్య

కాచిగూడ: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం మాజీ అధ్యక్షుడు బి.యాదయ్య 9వ వర్ధంతి సందర్భంగా బుధవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పలువురు వ్యాయామ ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బి.లక్ష్మయ్య, ప్రధానకార్యదర్శి పి.కృష్ణమూర్తి గౌడ్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరుచోట్ల రైళ్లు ఢీకొని ఇద్దరి మృతి

కాచిగూడ: రెండు వేర్వేరు చోట్ల బుధవారం రైళ్లు ఢీ కొని ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మృతి చెందారు. గుర్తుతెలియని వ్యక్తి(35) బుద్వేల్ – ఉందానగర్ రైల్వే స్టేషన్ల మధ్య పట్టాల వెంట నడుచుకుంటూ వెళ్తుండగా రైలు ఢీకొని మృతి చెందాడు. రైల్వే పోలీసులు విషయం తెలుసుకొని ఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రి మార్చురికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఆర్.ఎల్లప్ప తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తి (45) ఉందానగర్ రైల్వే స్టేషన్ వద్ద పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని మృతి చెందాడు. మృతదేహాన్ని రైల్వే పోలీసులు స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురికి తరలించారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముచ్చటగా.. మూడు పార్టీల ప్రచారం

గాంధీనగర్ వై జంక్షన్ వద్ద సందడి


వైజంక్షన్ వద్ద జరుగుతున్న మూడు పార్టీల కార్యక్రమాలు

చిక్కడపల్లి: గాంధీనగర్ డివిజన్ గాంధీనగర్ వై జంక్షన్ వద్ద మూడు ప్రధాన పార్టీల కార్యక్రమాలు పలువురిని విశేషంగా ఆకర్షించాయి. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లు మూడు కూడా ఇక్కడే కార్యక్రమాలు ప్రారంభించడంతో... ఇదేంటి మూడు పార్టీలు ఒకే చోట ప్రచార కార్యక్రమాలు జరుపుతున్నాయిని పలువురు చర్చించుకున్నారు. కాంగ్రెస్ నాయకులు అభిషేక్ కెన్నడీ, కెన్నడీ రాజు, గుర్రం శంకర్ చంద్రకళ ఆధ్వర్యంలో వై జంక్షన్ వద్దే ప్రచారం ప్రారంభించారు. అక్కడే బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రాకేష్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఇదే ప్రాంతంలో బీజేపీ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్‌లకు ఏర్పాట్లు చేశారు. కాంగ్రెస్ నేతలు ఆంధ్రాకేఫ్ వైపు ప్రచారానికి వెళ్లగా, బీఆర్ఎస్ కార్యకర్తలు హెబ్రోన్ చర్చి వైపు ప్రచారం చేసుకుంటూ వెళ్లిపోయారు. రేవంత్‌రెడ్డి సంబంధించిన పాట హోరెత్తింది.

'తెలంగాణ యోధుల' వారసులను ప్రభుత్వం గుర్తించాలి

హిమాయత్‌నగర్: తెలంగాణ భూదాన యోధులు, సాయుధ పోరాట యోధుల చరిత్రను భావితరాలకు తెలియజేసేందుకు వారి స్మారకాన్ని, విగ్రహాలను ఏర్పాటు చేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. భూదాన్ రామచంద్రారెడ్డి మెమోరియల్ ట్రస్ట్, ఆలిండియా సర్వసేవా సంఘ్ సంయుక్త ఆధ్వర్యంలో 'తెలంగాణ పరోపకారులు, వీరులు, వీరవనితల సంస్మరణ, వారి వారసుల సన్మాన సభ' బుధవారం బషీర్‌బాగ్‌లోని దేశోద్ధారక భవన్‌లో జరిగింది. సభకు ఆలిండియా సర్వసేవా సంఘ్ జాతీయ ట్రస్టీ, తెలంగాణ సర్వోదయ మండలి అధ్యక్షుడు తోలుపునూరి కృష్ణా గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మగ్దూం మొహియుద్దీన్ కుమారుడు జాఫర్ మొహియుద్దీన్, చాకలి ఐలమ్మ మనుమడు చిట్యాల రామచంద్రం, ఆరుట్ల కమలాదేవి మనుమడు ఆరుట్ల శ్రీకాంత్ రెడ్డి, భీం రెడ్డి నరసింహారెడ్డి కుమారుడు ప్రభాకర్ రెడ్డి తదితరులను ఆలిండియా సర్వసేవా సంఘ్ జాతీయ అధ్యక్షులు, భూదాన్ రామచంద్రారెడ్డి మెమోరియల్ సంస్థ ట్రస్టీ వెదిరె అరవింద్ రెడ్డిలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వెదిరె అరవింద్ రెడ్డి మాట్లాడుతూ... 'తెలంగాణ యోధుల' వారసులను ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఈ పోరాటయోధుల వారసులతో ఒక ఫోరంను ఏర్పాటు చేసి తెలంగాణ సాయుధ పోరాటయోధుల చరిత్రను భావితరాలకు అందించేందుకు అవసరమైన చర్యలను రాష్ట్ర ప్రభుత్వానికి సూచిస్తామన్నారు. తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. నేతలు దత్తపు చందులాల్ పటేల్, అనిగంటి దిలీప్ నేత, తొలుపునూరి నరేష్, చిట్యాల శ్వేత తదితరులు పాల్గొన్నారు.

'యూనివర్సిటీలు సెలవులను ప్రకటించాలి'


విద్యార్థులతో మాట్లాడుతున్న వేముల రామకృష్ణ

కాచిగూడ: మండుతున్న ఎండలు విద్యార్థులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న దృష్ట్యా ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన యూనివర్సిటీలు వెంటనే సెలవులు ప్రకటించాలని బీసీ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. బుధవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎండల ప్రతాపానికి తట్టుకోలే విద్యార్థులు కాలేజీలకు వెళ్లలేకపోతే అటెండెన్స్ తక్కువ ఉందని ఎగ్జామ్స్‌కు ప్రమోట్ చేయడంలేదని, ప్రాక్టికల్స్‌లో మార్కులు తక్కువ వేస్తామని యాజమాన్యాలు వేధిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కొన్ని జిల్లాల్లో వడదెబ్బ తగిలి కొందరు విద్యార్థులు మరణించిన సంఘటనలు ఉన్నాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సేన నాయకులు చంద్రశేఖర్, అశోక్, వంశీ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

డేబా విజయ్‌కుమార్‌కు సాధనశ్రీ పురస్కారం


డేబా విజయ్‌కుమార్‌ను జాతీయ సాధన శ్రీ పురస్కారం అందజేస్తున్న దృశ్యం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: అంతర్జాతీయ సాహిత్య, సాంస్కృతి, సామాజిక సేవా సంస్థ, శ్రీశ్రీ కళావేదిక జాతీయ కల్చరల్ వింగ్ డైరెక్టర్ డేబా విజయ్‌కుమార్‌ను జాతీయ సాధనశ్రీ పురస్కారంతో ఘనంగా సత్కరించారు. హైదరాబాద్ కన్నడ మందిరంలో ఇటీవల కన్నడ, తెలుగు ద్విభాషా సాహితీ గోష్ఠిలో జరిగిన కార్యక్రమంలో శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, ప్రముఖ కన్నడకవి పి.వి.ప్రదీప్‌కుమార్, బహుభాషా కవయిత్రి ప్రభాశాస్త్రీ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. అనంతరం బాగ్‌లింగంపల్లిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో ఫోక్ ఆర్ట్స్ థియేటర్స్ కోర్సు పూర్తి చేసి మిమిక్రీ ఆర్టిస్టుగా, ఫోక్ సింగర్‌గా, అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో కొల్లి రమాదేవి, ఈశ్వరీ భూషణం, డాక్టర్ టి.పార్థసారథి, రాజేంద్రప్రసాద్, నల్లా భాగ్యలక్ష్మి, గుప్తా హరిసర్వోత్తమనాయుడు తదితరులు పాల్గొని విజయ్‌కుమార్‌కు అభినందనలు తెలిపారు.

ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి


ముంపు ప్రాంతాన్ని పరిశీలిస్తున్న గౌతమ్‌రావు

అంబర్‌పేట: లోతట్టు ప్రాంతాల్లో వర్షపునీటి ముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు విఫలమవుతున్నారని బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్‌రావు మండిపడ్డారు. మంగళవారంరాత్రి కురిసిన వర్షానికి గోల్నాక శాంతినగర్‌లోని పలు ఇళ్లలోకి నీరు రావడంతో ప్రజలు అవస్థలు పడ్డారు. దీంతో ఆయన బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించి బాధితుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మూల రవీందర్‌గౌడ్, నర్సింగ్‌రావు యాదవ్, ఆర్‌కె రాంచందర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పదేళ్ల అభివృద్ధే గెలిపిస్తుంది: కిషన్‌రెడ్డి


భీమామైదాన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న పీఎస్ చారి, వెంకటేష్, శంకర్ తదితరులు


ఏవీ కళాశాల వద్ద జోరువానలో ప్రచారం చేస్తున్న కిషన్‌రెడ్డి

కవాడిగూడ: దేశంలో గత పదేండ్లలో ప్రధాని మోదీ నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే పార్లమెంటు ఎన్నికల్లో మూడోసారి బీజేపీని అధికారంలోకి తీసుకువస్తాయని సికింద్రాబాద్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారంరాత్రి కవాడిగూడ గగన్ మహాల్ ఏవీ కళాశాల వద్ద నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ఆయన హాజరయ్యారు. జోరుగా వాన కురుస్తున్నా లెక్కచేయకుండా వచ్చిన ప్రజలు, కార్యకర్తలు, నేతలను ఉద్దేశించి కిషన్‌రెడ్డి మాట్లాడారు. దేశం అన్ని రంగాల్లో మరింత ముందుకు సాగాలంటే ఈ ఎన్నికల్లో బీజేపీని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. సికింద్రాబాద్‌లో రెండోసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో కవాడిగూడ కార్పొరేటర్ జి.రచనశ్రీ, మాజీ కార్పొరేటర్ టి.రవీందర్, ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్ యాదవ్, రమేష్‌రాం, ఎంసీ మహేందర్ బాబు, జి.వెంకటేష్, మరిమల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భీమామైదాన్‌లో ప్రచారం

బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బుధవారం కవాడిగూడ డివిజన్‌లోని భీమా మైదాన్, పీఎస్ చారిగల్లీ లేన్‌లో బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పీఎస్ చారి, 65వ బూత్ అధ్యక్షుడు వెంకటేష్, సభ్యులు కె.శంకర్ ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. పీఎస్ చారి మాట్లాడుతూ బస్తీలో ఎక్కడకు ఎన్నికల ప్రచారానికి వెళ్లినా ప్రజలనుంచి మంచి విశేష స్పందన లభిస్తోందన్నారు.

కిషన్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం

కాచిగూడ: సికింద్రాబాద్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి జి.కిషన్‌రెడ్డికి మద్దతుగా కాచిగూడ డివిజన్‌లోని పోలింగ్ బూత్ 212లో బుధవారం బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్ యాదవ్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి బీజేపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. నరేంద్రమోదీ, కిషన్‌రెడ్డి అవినీతి ఆరోపణలు లేకుండా క్లీన్ ఇమేజ్ ఉన్న నాయకులని, అలాంటి వారే నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తారన్నారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు రాజ్‌కుమార్, శ్రీనివాస్, ఈశ్వర్, శ్రీధర్, వివేకాంద తదితరులు పాల్గొన్నారు.


కాచిగూడలో ప్రచారం చేస్తున్న కన్నె రమేష్ యాదవ్

ఇండియా కూటమికే బీసీల మద్దతు

● జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి


సమావేశంలో మాట్లాడుతున్న దుండ్ర కుమారస్వామి

కాచిగూడ: లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమికే బీసీల మద్దతు ఉంటుందని జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి తెలిపారు. బుధవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ సంపద అన్ని వర్గాలకు న్యాయబద్ధంగా అందాలంటే కులగణన చేపట్టాలని, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని, అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ఇండియా కూటమి అధికారంలోకి వచ్చాక రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని ఎత్తివేస్తామని రాహుల్‌గాంధీ ప్రకటించడం శుభపరిణామమని పేర్కొన్నారు. సమావేశంలో గాంధీ నారాయణ, జ్వాల సత్యనారాయణ, మహేంద్రబాబు, వెంకటరమణ, రాజేష్ యాదవ్, సాయి చరణ్, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ భావజాల పార్టీలను ఎన్నుకోవాలి

ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ కౌన్సిల్ అధ్యక్షుడు


ఎస్సీహెచ్ రంగయ్య

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: పర్యావరణం పట్ల బాధ్యతగా వ్యవహరించే పార్టీలకు మాత్రమే పార్లమెంటు ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించాలని ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ అధ్యక్షుడు ఎస్సీహెచ్ రంగయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా రాజకీయ పార్టీలు పర్యావరణ పరిరక్షణ ఊసెత్తడంలేదని, ఫలితంగా తలెత్తుతున్న ప్రకృతి విపత్తులు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణకు తగినంత కృషి చేయకపోవడం వల్లే గతంలో ఎన్నడూ లేనివిధంగా వేసవిలో ఉష్ణోగ్రతలు పెరిగిపోయి ఎండలు భయపెడుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటికైనా రాజకీయ పార్టీలు తక్షణమే పర్యావరణ పాలసీని ప్రకటించి ఓట్లు అడగాలని విజ్ఞప్తి చేశారు.

టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్‌గా రాజేంద్రప్రసాద్‌గౌడ్



సుందరయ్య విజ్ఞాన కేంద్రం: టీపీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా పేరెపల్లి రాజేంద్రప్రసాద్‌గౌడ్ నియమితులయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు టీపీసీసీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్‌గౌడ్ నియామక పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. లీగల్ సెల్ కన్వీనర్‌గా నియమితులైన రాజేంద్రప్రసాద్‌గౌడ్ బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడిగా పని చేశానని తెలిపారు. ఇటీవల శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జగదీశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. తనకు ఈ బాధ్యత అప్పగించిన రేవంత్‌రెడ్డి, పొన్నం అశోక్‌గౌడ్, జగదీశ్వర్‌గౌడ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

దానంకు మద్దతుగా ఇంటింటి ప్రచారం


కాచిగూడలో ఇంటింటి ప్రచారం చేస్తున్న మహేష్ యాదవ్

కాచిగూడ: సికింద్రాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌ను గెలిపించాలని ఆ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ప్రధానకార్యదర్శి ఎం.మహేష్ యాదవ్ కోరారు. బుధవారం కాచిగూడ డివిజన్ బసంత్ కాలనీ, లింగంపల్లి, కాచిగూడ పెట్రోల్ పంపు తదితర ప్రాంతాల్లో దానంను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు దేవిరెడ్డి విజితారెడ్డి, శ్యామ్‌రావు, శ్రీకర్, సోనూ తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌కే మాదిగల మద్దతు'



కాచిగూడ: పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగల మద్దతు కాంగ్రెస్ పార్టీకే ఉంటుందని దళిత హక్కుల పరిరక్షణ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు జి.కృష్ణ తెలిపారు. బుధవారం బర్కత్‌పురలో జరిగిన ఫోరం సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ తన స్వలాభం కోసమే బీజేపీకి మద్దతు ప్రకటించారని ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలోనే దళితుల అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. సికింద్రాబాద్ లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌కు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

సుబ్బారావు సాంస్కృతిక రంగం ఆప్తుడు

చిక్కడపల్లి: ఎందరో ఔత్సాహిక కళాకారులను త్యాగరాయ గానసభ వేదికగా ప్రోత్సహించిన గానసభ పూర్వ అధ్యక్షుడు కళా సుబ్బారావు సాంస్కృతిక రంగ ఆప్తుడు అని శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ పూర్వ వీసీ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. గానసభ ఆధ్వర్యంలో కళా సుబ్బారావు జయంతి బుధవారం జరిగింది. ముఖ్యఅతిథిగా ఇనాక్ పాల్గొని రంగస్థల ప్రముఖులు తుర్లపాటి రామచంద్రరావుకు కళా సుబ్బారావు స్మారక నాటక పురస్కారం బహూకరించారు. కార్యక్రమంలో గానసభ అధ్యక్షుడు కళా జనార్థనమూర్తి, సినీనిర్మాత రామసత్యనారాయణ, సమాజసేవకులు పీఎస్ఆర్ మూర్తి, కళాపోషకుడు గుడిబండి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.